# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం 27 ఆగస్టు 2025 | www.balagamtv.com | పేజీలు 4





పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు పండుగ సందర్భంగా బుధవారం పత్రికకు సెలవు. గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం




## ఓటు దొంగతనం గుజరాత్ నుంచే ప్రారంభమైంది

- **లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడురాహుల్ గాంధీ**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. 2012లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఓటు దొంగతనం ప్రారంభమైందని, 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత అది జాతీయ స్థాయికి చేరిందని అన్నారు. మధుబనీలో 'వోటర్ అధికార్ యాత్ర' సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ, "కొన్నేళ్ల క్రితం అమిత్‌షా ఒకసారి కాదు, పలుమార్లు 40%-%50 సంవత్సరాలు బీజేపీ అధికారంలో ఉంటుందని అన్నాడు. ఆయన ఇలా ధైర్యంగా ఎందుకు అన్నారో అప్పట్లో నాకు అర్థం కాలేదు. ఇప్పుడు నిజం బయటపడింది. ఎందుకంటే వీళ్లు ఓట్లు దొంగిలిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ యాత్రలో ఆయనతోపాటు ఆర్జేడీ నాయకుడు తేజశ్వి యాదవ్, విఐపీ అధినేత ముఖేశ్ సహని, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దిపాంకర్ భట్టాచార్య పాల్గొన్నారు.

"ఓటు దొంగతనం అంశంపై మోడీ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అమిత్‌షా కూడా మౌనంగా ఉన్నారు. దొంగ పట్టుబడితే పూర్తిగా మౌనమైపోతాడు" అని రాహుల్ విమర్శించారు. ఇండియా బ్లాక్ శక్తిని చూపిందని, ఇకపై ఎన్నికల కమిషన్, మోడీ, బీజేపీ ఓటు దొంగతనం చేసేందుకు వెనకాడతారని అన్నారు. సుపౌల్‌లో యాత్రలో చేరిన ప్రియాంకా గాంధీ వాద్రా భారీ జనసమూహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, "ప్రజల నమ్మకం కోల్పోయిన బీజేపీ కుట్రలు పన్నుతోంది. బీహార్‌లో విఫలమైన బీజేపీ-జేడీయూ ప్రభుత్వం అధికారంలో కొనసాగేందుకు ప్రజల ఓట్లు దొంగిలించాలనుకుంటోంది" అని ఆరోపించారు.

"లక్షలాది పేదలు, వెనుకబడిన వర్గాల ఓటు హక్కులు లాక్కోవడాన్ని అనుమతించం. రాజ్యాంగం ప్రతి భారతీయుడికి ఓటు హక్కు ఇచ్చింది. ఒక్క ఓటు కూడా దొంగిలించనివ్వం" అని స్పష్టం చేశారు. తర్వాత దర్భంగా చేరిన ప్రియాంకా, "మోడీ గారు కాంగ్రెస్ మీ ఎద్దును దొంగిలిస్తుందని అన్నారు. కానీ నిజానికి ఆయనే మీ ఓటు దొంగిలిస్తున్నారు. ఓటు అంటే పౌరుడి గుర్తింపు, హక్కుల పునాది. అది దొంగిలించనిస్తే మీ పౌరత్వమే కోల్పోతారు" అని హెచ్చరించారు.

మధుబనీలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా, కాంగ్రెస్ నాయకుడు రణదీప్ సింగ్ సుర్జేవాలా సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. "రాహుల్ గాంధీ యాత్ర కొత్త విప్లవానికి నాంది" అని సుర్జేవాలా అన్నారు. ఎన్నికల కమిషన్‌పై దాడి చేసిన మనోజ్ ఝా, "ప్రత్యేక సవరణకు ముందే 20% ఓట్లు తగ్గుతాయని చెప్పడం, చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ జ్యోతిష్కుడిలా ప్రవర్తించడం వంటిదే" అని విమర్శించారు.

ఇక పట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, "భారతీయులకే ఓటు హక్కు ఉంది. తుపాకులు, బాంబులతో పేదల ఓట్లు దొంగిలించిన వారు ఇప్పుడు రాజ్యాంగ గ్రంథం చేతబట్టుకుని తిరుగుతున్నారు" అని అన్నారు.

మిగితా4వ పేజీలో

# 30 నుంచి అసెంబ్లీ

- **కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ**
- **జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ నివేదిక ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**
- **అదే రోజు క్యాబినెట్ భేటీ**
- **మంత్రివర్గంలో స్థానిక సంస్థలు, బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా**
- **రేపు క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్టు సమర్పణ**



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై కీలక పరిణామం చోటుచేసుకుంది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 30 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనుంది. దాదాపు ఐదు రోజులపాటు కొనసాగే ఈ సమావేశాల్లో కాళేశ్వరం నివేదిక ప్రధాన అజెండాగా ఉండనుంది. దీంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు నెలకొనే అవకాశముంది.

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 30న ప్రారంభం కానున్నాయి. ఉదయం 10.30 గంటలకు శాసనసభ, మండలి కొలువుదీరనున్నాయి. అదే రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. తొలుత ఈనెల 29న క్యాబినెట్ మీటింగ్‌ను నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ ఆ తర్వాత ఆ భేటీని ఈనెల 30కి మార్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లే ప్రధాన అజెండాగా క్యాబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం శనివారమే క్యాబినెట్‌కు తన నివేదికను అందజేయనుంది. దానిపై మంత్రివర్గం చర్చిస్తుంది. శాసనసభా సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ రిపోర్టును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎదురుదాడి చేసే అవకాశముందనీ, దాన్ని ధీటుగా ఎదుర్కోవాలని సీఎం రేవంత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఇప్పటికే సంకేతాలిచ్చారు. మరోవైపు అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు సంబంధించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. 30న ఉదయం 10.30 గంటలకు శాసనసభ, మండలి ప్రారంభవ ్వవుతాయి. అసెంబ్లీలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణానికి సంతాపం ప్రకటించనున్నారు. ఆ తర్వాత సభలోని ఎమ్మెల్యేలందరికీ కాళేశ్వరం కమిషన్ నివేదిక కాపీలను అందజేస్తారని తెలిసింది. అనంతరం బీఏసీని సమావేశపరిచి, అసెంబ్లీని ఎన్ని రోజులపాటు నిర్వహించాలనేది నిర్ణయిస్తారు. శాసనమండలి సైతం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుంది. అక్కడ ఎమ్మెల్సీలకు కూడా కాళేశ్వరం కమిషన్ కాపీలను అందజేస్తారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రధానంగా కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికపైనే చర్చించనున్నారు. అందుకోసమే అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరుస్తున్నట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. కాళేశ్వరం కమిషన్ మొత్తం 115 మందిని విచారించింది. అందులో మాజీ సీఎం కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ తదితరులు ఉన్న సంగతి విదితమే. వారి నుంచి వివరణ తీసుకున్న కమిషన్ పూర్తి వివరాలను తన నివేదికలో పొందుపర్చి 660 పేజీల రిపోర్టును ప్రభుత్వానికి అందజేసింది. శాసనసభా సమావేశాల నేపథ్యంలో అటు గులాబీ పార్టీ కూడా అలర్ట్ అయ్యింది. ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మంగళవారం భేటీ అయ్యారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం నివేదికపై చర్చించేందుకే ప్రభుత్వం సమావేశాలు నిర్వహిస్తుండటంతో అధికార పక్షాన్ని ఎలా ఎదుర్కొందాం? నివేదికలోని అంశాలపై ఎలా స్పందిద్దాం? అనే అంశాలపై వారు సమాలోచనలు చేశారు. కాళేశ్వరంతో

మిగితా4వ పేజీలో

## వైష్ణవ్ దేవి మార్గంలో విరిగిపడ్డ కొండచరియలు.



- **9 మంది మృతి**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడడంతో జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ లలోనూ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్ లోనూ జనజీవనం అస్తవ్యస్తం అయింది. నదులు ఉప్పొంగాయి, రహదారులు కొట్టుకుపోయాయి. మేఘాలు విరుచుకుపడడంతో వరదలు సంభవించాయి. ఒడిశా, హిమాచల్ ప్రదేశ్ లోని మనాలిలను వరదలు ముంచెత్తగా,జమ్మూకశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్ లో పలుచోట్ల కొండచరియలు విరుచుకుపడ్డాయి.జమ్మూకశ్మీర్ లో 9 మంది చనిపోయారు. వైష్ణవ్ దేవీ యాత్ర మార్గంలో కొండచరియలు విరిగి పడడంతో ఐదుగురు చనిపోయారు. 14 మంది గాయపడ్డారు. యాత్రను నిలిపివేశారు. దోడా ప్రాంతంలో మేఘ విస్ఫోటనం తో వరదలు సంభవించాయి. పది ఇళ్లు నేలమట్టమై, నలుగురు చనిపోయారు. భారీ వర్షాలతో జమ్మూకశ్మీర్ కుదేలయింది. కథువా, కిష్త్వార్ లలోనూ మేఘవిస్ఫోటనాలు సంభవించాయి. కథువా, సాంబా, జమ్మూ, రాంబన్, కిష్త్వార్ లతో సహా జమ్మూ ప్రాంతం అంతా హై అలర్ట్ ప్రకటించారు.

జమ్మూలో అన్నిస్కూళ్లు, ప్రభుత్వకార్యాలయాలను మూసివేశారు. సైన్యం రంగంలోకి దిగింది. పెద్దఎత్తున సహాయక చర్యలు చేపట్టారు. జమ్మూ %-% శ్రీనగర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ను నిలిపివేశారు. స్థానిక వాగు ఉప్పొంగడంతో దోడా జిల్లాలోని కీలకమైన రహదారి కొట్టుకు పోయింది. తావి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది.నదులు, వాగులతో నీటమట్టాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు హెచ్చరించారు. సైన్యం రక్షణ, సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉంది. ప్రాణనష్టం నివారించేందుకు,పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ వర్షాల కారణంగా చాలా చోట్ల ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ దెబ్బతినడంతో నెట్ వర్క్ కు అంతరాయం కలిగింది.ఉత్తర రైల్వే కట్రా, ఉధంపూర్, జమ్మూరైల్వే స్టేషన్లకు వెళ్లే 18 రైళ్లను రద్దు చేశారు.

## రైతులు ధర్నాలు చేస్తుంటే సీఎం, మంత్రులు ఎక్కడ?

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ధర్నాలు చేస్తుంటే.. సిఎం, మంత్రులు ఎక్కడ? అని ప్రశ్నించారు. సమస్యలు ఇక్కడుంటే సిఎం, మంత్రులు ఉండేది ఢిల్లీ, బీహార్ లోనా? అని కెటిఆర్ నిలదీశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ పార్టీలకు ఓట్లు. రాష్ట్ర ప్రజలకు పాట్లు అని ఎద్దేవా చేశారు.



యూరియాను కాంగ్రెస్ ఎంపిలు తేలేరని బిజెపి ఎంపిలు అడగరు అని కెటిఆర్ చురకలంటించారు.

## మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకం

- **నలుగురిని అరెస్టు చేసిన ఈగల్ బృందం**
- **1.15కిలోల గంజాయి స్వాధీనం**
- **50 మంది విద్యార్థులను విచారించిన పోలీసులు**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ రాకెట్ గుట్టును ఈగల్ బృందం రట్టు చేసింది. విద్యాసంస్థలలో వ్యాపిస్తున్న మత్తు పదార్థాల ముఠాలను అణచివేయడానికి ప్రభుత్వం ఈగల్ ప్రత్యేక బందాలను రంగంలోకి దించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈగల్ బృందాలు భారీ ఎత్తున డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నాయి. కొరియర్‌లో, ఎంటర్‌ప్రైజెస్ పేరుతో వస్తున్న పార్సల్స్‌లో గంజాయి, డ్రగ్స్ ఉంటున్నాయని గుర్తించిన ఈగల్ బృందాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారంలోని మహీంద్రా యూనివర్సిటీతోపాటు చుట్టుపక్క సైతం మత్తుపదార్థాలు సరఫరా చేస్తున్నారని గుర్తించిన ఈగల్ బృందాలు విచారణ



చేపట్టాయి. తాజాగా మంగళవారం హైదరాబాద్ మహీంద్ర యూనివర్సిటీ క్యాంపస్ చుట్టూ పాకిన డ్రగ్స్ భూతాన్ని బయట పెట్టారు. ఈ ఆపరేషన్‌లో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి 1.15 కిలోల గంజా, 47 గ్రాముల 'ఓజీ' వీడ్, ప్యాకింగ్

మిగితా 4వ పేజీలో

## ఎస్టీలకు అన్యాయం చేస్తే ఉపేక్షించం

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ఎస్టీలకు అన్యాయం చేస్తే ఉపేక్షించమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కివెంకటయ్య అన్నారు. ఎస్టీల ప్రత్యేక అభివృద్ధి నిధులు కాగితాల మీద చూపెడుతూ.. ఖర్చు నామ మాత్రంగా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెచ్చించిన నిధులు ఖర్చు చేయకపోతే తరతరాలుగా వెనుకబాటుకు గురైన గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీఎస్ఎస్‌భవన్‌లో సంబంధిత అధికారులతో గిరిజన అభివృద్ధి నిధులపై సమీక్ష నిర్వహించారు. నొడల్ ఏజెన్సీ సమావేశాలు జరుగుతున్నాయా అని అరా తీశారు. మార్చిలో జరిగిందని అధికారులు సమాధానం ఇవ్వగా, ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను ఎందుకు పిలవడం లేదని నిలదీశారు. "2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.15,232 కోట్లను కేటాయించగా, కేవలం రూ.10,400 కోట్లను ఖర్చు చేశారు. గిరిజన శాఖకు కేటాయించిన రూ.3,025 వేల కోట్లలో కేవలం రూ.1728 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు" అని వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాలు, బదిలీలు, ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అన్యాయం చేస్తే ఊరు కోమని హెచ్చరించారు. ఇంజినీరింగ్ శాఖ, గురుకులాలు, హస్టళ్ళు, అటవి హక్కుల చట్టం, ట్రైకార్, జీసీసీ తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, కమిషన్ సభ్యులు నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మినారాయణ, రేణికుంట ప్రవీణ్, జిల్లా శంకర్, గిరిజిన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి ముఖ్య కార్యదర్శి అలగు వర్షిణి, కమిషనర్ సీతాలక్షి ఇతర ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు పూరి

- **4,454 మందికి లాభం**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. మొత్తం 4,454 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది.

**పదోన్నతుల వివరాలు**

880 మంది స్కూల్ అసిస్టెంట్లు ? గ్రేడ్-II గెజిటెడ్ హెడ్‌మాస్టర్లు
మల్టీజోన్-1 : 490 మంది
మల్టీజోన్-2 : 390 మంది
3,574 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు (%ూ+ం) ?% పదోన్నతులు
వీరిలో 811 మంది ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు
2,763 మంది ఎస్‌జిటిలు ? స్కూల్ అసిస్టెంట్లు
సమాచారం అందించినవారు

పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం సకాలంలో పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు 15 రోజుల్లోగా తమ కొత్త పోస్టుల్లో చేరాలని ఆదేశించారు.

ఖాళీల మేరకు కాలానుగుణంగా పదోన్నతులు, బదిలీలు చేపడతామని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండటం విద్యార్థుల నాణ్యమైన విద్యకు కీలకం అన్నారు. ప్రస్తుతం విద్యాశాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మంత్రిగా ఉన్నారు. ఆయన పలు సందర్భాల్లో విద్యా వ్యవస్థ బలోపేతం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్న విషయం తెలిసిందే. ఉపాధ్యాయుల పదోన్నతులు పూర్తి కావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

### సాదా బైనామాలకు
## హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2020 అక్టోబరు 12 నుంచి నవంబరు 10 వరకు స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించేందుకు కోర్టు అనుమతించింది. కొత్తగా తెచ్చిన భూభారతి చట్టంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ అంశం పొందుపరిచినట్టు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ వివరణతో సంతృప్తి చెందిన

మిగితా 4వ పేజీలో

## భారత నావికాదళంలోకి ఉదయగిరి, హిమగిరి యుద్ధనౌకలు



**బలగం టీవీ, విశాఖపట్నం బ్యూరో**

భారత నావికాదళ శక్తిని మరింతగా పెంచుతూ మరో రెండు ఆధునిక స్టెల్త్ గైడెడ్ క్షిపణి యుద్ధనౌకలు జాతికి అంకితం అయ్యాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం విశాఖలో జరిగిన ఘన కార్యక్రమంలో ఉదయగిరి, హిమగిరి నౌకలను అధికారికంగా నావికాదళంలో చేర్చారు. రెండు నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం.

**ప్రాజెక్టు 17(శివాలిక్) తరగతి ఆధారంగా అభివృద్ధి**

ఉదయగిరి, హిమగిరి నౌకలు ప్రాజెక్టు 17(శివాలిక్) తరగతి నౌకల ఆధునిక వెర్షన్లు. వీటిలో స్టెల్త్ టెక్నాలజీ (రాడార్ నుంచి తప్పించుకునే సామర్థ్యం), అధునాతన ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. దీని వల్ల సముద్రంలో భారత్ శక్తి మరింత బలోపేతం కానుంది.

**దేశీయ షిప్‌యార్డుల్లో నిర్మాణం**

ఉదయగిరి: ప్రాజెక్టు 17ఏ కింద ముంబైలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్లో నిర్మితమైంది.

హిమగిరి: కోల్‌కతాలోని లిగార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్‌లో నిర్మించబడింది.

తూర్పు నావికాదళంలో చేరిక

ఈ రెండు నౌకలు తూర్పు నావికాదళంలో భాగమవుతున్నాయి. వీటి చేరికతో భారత్ ఇప్పుడు మూడు యుద్ధనౌకల స్క్వాడ్రన్ కలిగి ఉంది.

**రాజకీయ, వ్యూహాత్మక ప్రాధాన్యం**

నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ యుద్ధనౌకలు పాకిస్థాన్, చైనా దేశాలకు ఆందోళన కలిగిస్తాయి. అలాగే, హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత్ ప్రయోజనాలను కాపాడుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయి.

## పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు వేగవంతం

- **తుది ఓటర్ల జాబితా నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల సంఘం**
- **రేపటిలోగా పంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల జాబితా**
- **సెప్టెంబర్ 2న తుది ఓటర్ల జాబితా**
- **29, 30తేదీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు**
- **30న అభ్యంతరాల స్వీకరణ...**
- **31న తుది జాబితా ప్రచురణ**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపడానికి సన్నద్ధమవుతోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే ఓటర్ల జాబితాల ప్రదర్శనకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసింది.

### షెడ్యూల్ వివరాలు:

ఆగస్టు 26 వరకు గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాల తయారీ ఆగస్టు 28 ఆయా పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన ఆగస్టు 28-30 - ఓటర్ల జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ. ఆగస్టు 31 జిల్లా పంచాయతీ అధికారి అభ్యంతరాల పరిశీలన



సెప్టెంబరు 2 తుది ఓటర్ల జాబితా ప్రదర్శన

**రిజర్వేషన్ల అంశం**

కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించి ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. గవర్నర్ దానిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. ఈ విషయం పరిష్కారమయ్యేలోపే సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున బీసీలకు 42% రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు.

ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల కాగానే పంచాయతీ రాజకీయాల్లో ఎన్నికల సందడి మొదలైంది. గ్రామాలు, వార్డుల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఇప్పటికే తమ పార్టీ నేతలను, స్థానిక ప్రభావశీలులను సంప్రదిస్తూ మద్దతు కోరడం మొదలుపెట్టారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మాత్రం బీసీ రిజర్వేషన్ల వ్యవహారం తుది పరిష్కారానికి వచ్చిన తర్వాత జరగవచ్చని భావిస్తున్నారు. మొత్తానికి, సెప్టెంబరు నెలాఖరులోపే పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యేలా సన్నాహాలు జరుగుతున్నాయి.

## 4 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

- **బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం**
- **నేడు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు**
- **రేపు ఏడు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరిక**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ

మిగితా 4వ పేజీలో

# హిమాచల్ ప్రదేశ్‌లో మళ్లీ వర్ష ప్రభావం





**● ధర్మశాలలో భవనం కూలి భారీ నష్టం**

**బలగం టీవీ, హైదరాబాద్**

హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌లో మళ్లీ ప్రకృతి తాను కోపం చూపింది. ఇప్పటికే కుండపోత వర్షాల కారణంగా తీవ్ర ప్రభావానికి లోనైన రాష్ట్రంలో సోమవారం భారీ వర్షం కురిసింది. కులు, మనాలీ, సిమ్లా, ధర్మశాల వంటి ప్రధాన ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కొనసాగుతోంది. ధర్మశాలలోని సుదే ప్రాంతంలో మూడు అంతస్తుల భవనం ఒక్కసారిగా కూలిపోయింది. అయితే, అధికారులు ముందే భవనాన్ని ఖాళీ చేయించడంతో పెను ప్రమాదం తప్పింది. కూలిపోయే దృశ్యం వీడియోల్లో కనిపించి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

రాష్ట్రవ్యాప్తంగా ఉప్పొంగిన నదులు, కొండచరియలు విరిగిపోవడం, చెట్లు, విద్యుత్ స్తంభాలు తుడిచివేత వర్షానికి సంబంధించిన ప్రధాన సైగలు. కిరాట్పూర్–మనాలీ జాతీయ హైవేపై భారీ నష్టం ఏర్పడడంతో మండి, మనాలీ ప్రాంతాల్లో రహదారి ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. మనాలీ సమీపంలో బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోవడంతో పాపులర్ టూరిస్టు కేంద్రానికి రాకపోకలు ఆపివేయాల్సి వచ్చింది. మండి, కులు ప్రాంతాల్లో నదీ ప్రవాహం డేంజర్ మర్క్‌ను దాటి సాగుతుండడంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి ప్రజలను తాత్కాలికంగా తరలిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ అధికారులు మరో 24 గంటల పాటు నది సమీప ప్రాంతాలకు వెళ్ళవద్దని, టూరిస్టులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



**బలగం టీవీ, న్యూయార్క్**

ఈ సంవత్సరం చివరలో చైనా పర్యటనకు వెళ్తానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. చైనా–అమెరికా మధ్య అద్భుతమైన సంబంధాలు కొనసాగించాలన్నది తమ నిర్ణయం, అయితే అమెరికా ఆధిపత్యం పై ఎల్లప్పుడూ స్పష్టత ఉంటుందని ట్రంప్ తెలిపారు. వాణిజ్య విభేదాల్లో బీజింగ్ కంటే వాషింగ్టన్ బలంగా ఉందని ట్రంప్ తెలిపారు. చైనా వద్ద కొన్ని వ్యూహాత్మక కార్డులు ఉన్నప్పటికీ, అమెరికా వద్ద "అద్భుతమైన కార్డులు" ఉన్నాయని, ఆ కార్డులను తాము ఉపయోగిస్తే చైనా పెద్ద నష్టాన్ని చవి చూడాల్సి వస్తుందని తెలిపారు. ఆటోమొబైల్, రక్షణ రంగానికి కావాల్సిన మ్యాగ్నెట్స్‌ను చైనా తప్పకుండా అమెరికాకు సరఫరా చేయాల్సిందని స్పష్టత ఇచ్చారు. తప్పిస్తే టారిఫ్‌లను 200 శాతం పెంచే అవకాశం ఉందని హెచ్చరించారు.

అమెరికా టెక్ కంపెనీలపై పలు దేశాలు విధిస్తున్న డిజిటల్ పన్నులను ట్రంప్ తీవ్రంగా ఖండించారు. "మా టెక్ కంపెనీలపై పన్నుల రూపంలో జరుగుతున్న దాడులకు ఎదురుగా నిలబడతాము. డిజిటల్ సర్వీసెస్ చట్టాలు, మార్కెట్ రెగ్యులేషన్స్ వంటి నిబంధనలు అమెరికా టెక్నాలజీకి హాని కలిగిస్తున్నాయి. చైనా కంపెనీలపై ఎలాంటి పన్నులు వేయడంలేదని గమనించాలి," అని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, ఇతర దేశాలు అమెరికా టెక్ కంపెనీలను గౌరవించకపోతే, పరిణామాలు తీవ్రమవుతాయని హెచ్చరించారు.

# సెప్టెంబర్ 15 లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి..

- **ఉత్పత్తిలో వెనుకబడిన వారు వేగం పెంచాలి..**
- **రెండు షిఫ్ట్ లలో ఉత్పత్తి చేయాలి..**
- **త్వరలో ఆర్డర్ల బిల్లులు చెల్లిస్తాం..**
- **రెండో చీర డిజైన్ పూర్తి కాలేదు..**
- **ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష..**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు అంద జేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్, వారు ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు.

ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15వ తేదీ లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యులు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తిలో వెనుకబడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు. దీంతో మిగతా ప్రక్రియ వేగంగా పూర్తి అవుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా చీరలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిరంతరం ప్రభుత్వ ఆర్డర్లు అందించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలోని యంత్రాలను ఆధునీకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. దీంతో మార్కెట్ తో పోటీ పడే అవకాశం ఉంటుందని, మరిన్ని ఆర్డర్లు వస్తాయని తెలిపారు వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆలోచన చేయాలని సూచించారు.

వస్త్ర పరిశ్రమ ఆర్డర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, జీఎస్టీ తదితర సమస్యలను పరిశ్రమ బాధ్యులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ఆట సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కో సీజీఎం ఎన్ వీ రావు, ఏడీ రాఘవరావు, అధికారులు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ స్థాయి సదుపాయాలు

**● విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**బలగం టీవీ, చౌటుప్పల్**



ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చెందిన ఆర్కిటెక్ట్ మురళీతో కలిసి ఆయన చౌటుప్పల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి భవనాలను పరిశీలించారు.

"పాఠశాల భవనాలు దేవాలయాల వలె పవిత్రంగా ఉండాలి అన్నది నా ఆకాంక్ష" అని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో మండల, మున్సిపల్ కేంద్రాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సర్వే చేసి వాటిని 'టెన్ ప్లస్ టూ' స్థాయికి సరిపడేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఒక్క చౌటుప్పల్ మున్సిపాలిటీలోనే మూడు క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. "నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తాను. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదివేలా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాను" అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిధులతో పాటు పారిశ్రామికవేత్తల నుండి సీఎస్ఆర్ నిధులు సమీకరించి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుర్వి నర్సింహగౌడ్, బోయ దేవేందర్, బొంగు జంగయ్య, ఉప్పు భద్రయ్య, ఎండీ హన్నూబాయి, బాబా షరీఫ్, దేప రాజు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపులో చంద్రబాబును రేవంత్ ఆదర్శంగా తీసుకోవాలి: మందకృష్ణ

**బలగం టీవీ, కామారెడ్డి**



పింఛన్ల పెంపు విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా, పింఛన్ల పెంపుపై ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కామారెడ్డి జిల్లా బీర్కూర్‌లో నిర్వహించిన 'మహాగర్జన' సన్నాహక సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మందకృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6 వేల, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల, కండరాల క్షీణత బాధితులకు రూ.15 వేల వరకు పింఛన్లు అందిస్తోంది. కానీ తెలంగాణలో ఇప్పటికీ పెంపు లేకపోవడం దారుణం" అని విమర్శించారు. ప్రభుత్వాలు కేవలం ఉద్యమాలు, పోరాటాల ద్వారానే స్పందిస్తాయని, ప్రజా పోరాటాలతోనే న్యాయం సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో పింఛన్ల పెంపు కోసం ఒత్తిడి తేవడానికి సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ 'మహాగర్జన' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఇతర పింఛన్‌దారులు అధిక సంఖ్యలో హాజరై తమ హక్కులను సాధించుకోవాలని మందకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, జిల్లా అధ్యక్షుడు సాయిలు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో ఫోన్‌పే గృహ బీమా

## కేవలం రూ.181తో ఇంటికి పూర్తి భద్రత

**బలగం టీవీ, హైదరాబాద్**




ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా కొత్త గృహ బీమా పాలసీని ప్రకటించింది. కేవలం రూ.181 వార్షిక ప్రీమియంతోనే వినియోగదారులు తమ ఇంటికి పూర్తి భద్రత పొందవచ్చు. ఫోన్‌పే యాప్ ద్వారా ఎటువంటి పత్రాలు లేకుండా, పూర్తిగా డిజిటల్ విధానంలో నిమిషాల్లోనే ఈ బీమా పాలసీని పొందవచ్చు.

**రూ.10 లక్షల నుంచి రూ.12.5 కోట్ల వరకు భద్రత**

వినియోగదారులు తమ ఇంటి విలువ ఆధారంగా రూ.10 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.12.5 కోట్ల వరకు బీమా హామీని ఎంచుకోవచ్చు. ఇది కేవలం ఇంటి నిర్మాణానికే కాకుండా, ఇంట్లోని ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర విలువైన ఆస్తులకు కూడా వర్తిస్తుంది. అగ్నిప్రమాదం, వరదలు, భూకంపాలు, అల్లర్లు, దొంగతనం వంటి 20కి పైగా ఊహించని నష్టాల నుంచి రక్షణ కల్పిస్తుంది.

**"ప్రతి ఒక్కరికీ అందుబాటులో బీమా" – విశాల్ గుప్తా**

ఫోన్‌పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సీఈఓ విశాల్ గుప్తా మాట్లాడుతూ "ప్రతి భారతీయుడికి తక్కువ ఖర్చుతో బీమాను అందుబాటులోకి తేవడమే మా లక్ష్యం. సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల. ఆ ఆస్తిని కాపాడుకోవడానికి మా గృహ బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎలాంటి తనిఖీలు లేకుండా, దీర్ఘకాలిక ప్రక్రియ లేకుండా వినియోగదారులు ఆన్‌లైన్‌లోనే పాలసీ పొందవచ్చు" అని అన్నారు. సాధారణంగా గృహ రుణాలతో వచ్చే బీమా పాలసీల ప్రీమియం ఎక్కువగా ఉండటంతో పాటు పలు పరిమితులు ఉంటాయి. కానీ ఫోన్‌పే ఈ సమస్యను అధిగమించింది. గృహ రుణం ఉన్నవారికి మాత్రమే కాకుండా లేనివారికి కూడా ఈ సౌకర్యం లభిస్తుంది. అన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఈ పాలసీని గృహ రుణాల కోసం అంగీకరిస్తాయని ఫోన్‌పే ప్రకటించింది.

# ఆరోగ్యశ్రీ పేరుతో మోసాలు.. సీఏ విద్యార్థి సత్యం అరెస్ట్..

- ఆరోగ్య శాఖ నుండి మాట్లాడుతున్నాం హాస్పిటల్ ఖర్చుల రీఫండ్ అంటూ నిందుతుడు మోసాలు..
- సత్యంకి సహకరించిన సలీం మాలిక్ గతంలో అరెస్ట్ రిమాండ్ కి తరలింపు..
- తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాల్లో కలసి ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ నందు 118 పిటీషన్లలో సుమారుగా 90 లక్షల రూపాయల వరకు మోసాలు..
- నిందుతుణ్ణి ఢిల్లీలో పట్టుకున్న జిల్లా సైబర్ టీమ్,ముస్తాబాద్ పోలీసులు..
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
ఎస్పీ మాట్లాడుతూ.. ఢిల్లీకి చెందిన సత్యం అనే వ్యక్తి ప్రస్తుతం సీఏ చదువుతూ దొంగిలించిన మొబైల్ ఫోన్స్ యొక్క లాక్ లు తన తండ్రి మొబైల్ రిపేర్ షాప్ నందు లాక్ లు తీసి అట్టి మొబైల్స్ మరియు కొత్త సిమ్ కార్డ్స్ తీసుకొని భాగ్యనగర్ కాలనీ జమ్మలమడుగు కడప జిల్లా చెందిన ముల్లుంటి సలీం మాలిక్ అనే వ్యక్తికి కొరియర్ ద్వారా పంపగా ఇద్దరు కలసి ఆరోగ్య శాఖ నుండి మాట్లాడుతున్నాం అంటూ బాధితులకు కాల్స్ చేస్తు హాస్పిటల్ ఖర్చుల రీఫండ్ చేస్తామని చెప్పి బాధితులకు దొంగిలించిన మొబైల్స్ నుండి కాల్ చేస్తూ వారికి ఒక లింక్ పంపించి ఆ లింకు ఓపెన్ చేసి యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే మీకు మీ యొక్క ఆరోగ్యశ్రీలో ఖర్చయిన డబ్బులు తిరిగి మీ అకౌంట్లో క్రెడిట్ అవుతాయని మోసాలకు పాల్పడుతున్నరు.

అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ముస్తాబాద్ మండలంలో ధమ్మా రాజిరెడ్డి అనే బాధితునికి మరియు వేములవాడ టౌన్ పరిధిలో బొల్గమ్ ప్రేమ కుమార్ అనే బాధితులకు నిందుతులు సత్యం మరియు సలీం మాలిక్ కాల్ చేసి ఆరోగ్య శ్రీ డబ్బులు రిఫండ్ చేస్తానని చెప్పగా బాధ్యతలు నమ్మి %ఖూక్ష్మీ% పిన్ ఎంటర్ చేయడం ద్వారా ముస్తాబాద్ కి చెందిన రాజిరెడ్డి 46 వేల రూపాయలు, ప్రేమ కుమార్ 10,000 రూపాయలు నష్టపోవడం జరిగింది. రాజిరెడ్డి పిర్యాదు మేరకు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ముస్తాబద్ ఎస్.ఐ గణేష్,జిల్లా సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, మరియు సిబ్బంది గంగారెడ్డి,రాజు, కిట్టు, మహేష్,ముస్తాబాద్ కానిస్టేబుల్ కాసిం లు టీమ్ గా ఏర్పడి సాంకేతికత ఆధారంగా గతంలో సలీం మాలిక్ అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని, సత్యంను ఢిల్లీ లో అదుపులోకి తీసుకొవడం జరిగిందని,సత్యం అనే నిందుతునిపై తెలుగు రాష్టాల్లో ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ నందు 118 ఫిర్యాదులల్లో సుమారు 90 లక్షల మోసాలు చేసినట్టు గుర్తించడం జరిగిందని,నిందుతుణ్ణి ఈరోజు రిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ముస్తాబద్ ఎస్.ఐ గణేష్,సైబర్ టీం ఆర్.ఐ ఎస్.ఐ జునైద్ ,సైబర్ సిబ్బంది కిట్టు, గంగారెడ్డి, మహేష్, రాజు, ముస్తాబద్ కానిస్టేబుల్ కాశిం లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# బహ్రెయిన్ జైలు నుంచి ఐదుగురిని విడిపించండి..

- సీఎం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించిన నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు..
- ముగ్గురు నిజామాబాద్, ఒకరు జగిత్యాల, మరొకరు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు..



**బలగం టీవీ, హైదరాబాద్**
బహరేన్ లో రెండేళ్ళ జైలుశిక్ష విధించబడిన ఐదుగురు తెలంగాణ కార్మికుల కుటుంబ సభ్యులలో నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు సహాయం కోసం మంగళవారం హైదరాబాద్ లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సూచన మేరకు వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరిట అందరు కలిసి ఒక ఉమ్మడి వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లు గల్ఫ్ కుటుంబాలను సీఎం ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ వద్దకు తీసికెళ్లి సమస్య తీవ్రతను వివరించారు. వారి గోడు విన్న వెంటనే ఆమె సీఎంఒ లో కీలక అధికారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ వి. శేషాద్రి దృష్టికి ఈ సమస్యను తీసికెళ్లారు. గల్ఫ్ కుటుంబాల వెంట బొజ్జ అమరేందర్ రెడ్డి, బషీర్ అహ్మద్, మోత్కూరి నవీన్ గౌడ్, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు. గడువు తీరిన ఆహార ఉత్పత్తుల తేదీలను ఫోర్జరీ చేసి మార్చడం, నిల్వ, మార్కెటింగ్, అమ్మకం చేసిన ఆహార భద్రతా కేసులో ముగ్గురికి మూడేళ్లు, 19 మందికి రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంఘటన ఇటీవల బహరేన్ లో జరిగింది. వీరిలో

నిజామాబాద్ జిల్లాకు చెందిన నకిడి లింబాద్రి (డిచుపల్లి), కర్రోల్ల లక్ష్మినర్సింహ (మల్లారం), తిమ్మజడ సంతోష్ (తిర్మన్ పల్లి), జగిత్యాల జిల్లాకు చెందిన గోవింద్ రాకేష్ (రత్నాపూర్), రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బంటు బాబు (కొండాపూర్) అనే ఐదుగురు యువకులు ఉన్నారు. గోదాములో ఆహార ఉత్పత్తులపై లేబుళ్ల తొలగించి, కొత్త తేదీలతో స్టిక్కర్లు అతికించడానికి కంపెనీ యాజమాన్యం కార్మికులను ఉపయోగించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చెప్పినట్లు డ్యూటీ చేయడం, చేసేపని మంచో%ౌ% చెడో అవగాహన లేకపోవడం ప్రవాసీ కార్మికుల పాలిట శాపమైందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా జైల్లో ఉన్న కార్మికులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని కోరారు. బహరేన్ లోని తెలంగాణ సామాజిక సేవకులు కోటగిరి నవీన్ ఇండియన్ ఎంబసీ ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చారని వారు తెలిపారు.

యజమాని ఒత్తిడి వలన అమాయకులైన కార్మికులు విధులు నిర్వర్తించిన విషయాన్ని గమనించాలని, ప్రత్యేక కేసుగా పరిగణించి వారికి 'క్షమాబిక్ష' లభించేలా చూడాలని బాధితుల కుటుంబ సభ్యులు నకిడి గంగామణి (డిచుపల్లి), కర్రోల్ల సరస్వతి (మల్లారం), తిమ్మజడ నర్సవ్వ (తిర్మన్ పల్లి), గోవింద్ విజయ (రత్నాపూర్), బట్టు స్నేహ (కొండాపూర్) లు కోరుతున్నారు.

# మట్టి విగ్రహాలనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**



ఎంపీహెచ్ఎస్ పెద్దూరు పాఠశాలలో వినాయక చవితి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి మట్టితో గణపతి విగ్రహాలను చాలా అందంగా తయారు చేశారు. మట్టి విగ్రహాలను, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగిస్తే పర్యావరణ కాలుష్యం జరుగుతుందని ఉపాధ్యాయులు తెలియజేశారు. మట్టిలో కొన్ని విత్తనాలు కలిపి వినాయకులను తయారు చేస్తే,వాటిని చిన్న కుండీలలో నిమజ్జనం చేసిన తర్వాత , ఆ మట్టిలో నుండి మొక్కలు మొలకెత్తుతాయని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన చిన్ని చిన్ని చూడ చక్కనైన గణపయ్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్, ఉపాధ్యాయ బంధం చక్రవర్తిల రమాదేవి, గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్ భాగ్యనగరం మాధవి, లకవత్ ఉమా, బైరివాణి శ్రీ, కడర్ల కల్పన, నాగుల వీణ, నందాల శంకర్, జనగాం రాజమల్లు, ఈరబోయిన రవికుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ రఘునాథ్

**బలగం టీవీ, బోయినిపల్లి:**
తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ, రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లిలో ఇంటర్మీడియట్ మరియు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరుకు గల ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కొరకు నేరుగా స్కూల్లోనే దరఖాస్తు చేసుకొని ప్రవేశము పొందగలరని ప్రిన్సిపాల్ రఘునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘునాథ్ మాట్లాడుతూ.. 'తేదీ 28/08/2025 నుండి 30/08/2025 వరకు స్పాట్ అడ్మిషన్లు జరిగునని,9వ,10వ మరియు ఇంటర్ తరగతులలో ప్రవేశం కోరే అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి కలదు. ఫిజిక్స్ వల్ల కాన్ అకాడమీ మరియు అంకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఐఐటీ, నీట్, క్లాట్ మరియు ఇతర పోటీపరీక్షలకు ఐ.ఎఫ్.పి బోర్డ్ ప్రాజెక్టర్ మరియు కె యన్ ల ద్వారా 6వ, 7వ,8వ,9వ,10వ తరగతుల మరియు ఇంటర్ విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ క్లాస్సేస్ నిర్వహించబడును' అని తెలిపారు.




# మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**బలగం టీవీ, ఇల్లంతకుంట**
మట్టి గణపతి లను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దామంటూ వాణీనికేతన్ హై స్కూల్ విద్యార్థులు మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన మట్టి గణపతి విగ్రహాలను బస్టాండ్ ప్రాంతంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలను వినియోగించడం శ్రేయస్కరం కాదన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసిన చెరువులోని నీటిని తాగడం వల్ల పశుపక్షాదులు అనారోగ్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, శోభ, కళ్యాణి, సునంద, మహాలక్ష్మి, రేణుక, సునీత, రేఖ, లావణ్య, సుమంగళి, జలజ, మౌనిక, రేణుక, శాంత, పద్మ, షమీమా, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిపాలన చేతగాకనే రాష్ట్రంలో యూరియా కొరత..

- జిల్లా సర్పంచుల పోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**



రాష్ట్రంలో కొనసాగుతున్న యూరియా కొరత పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లేనని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో లేని ఈ సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు డిమాండ్ చేశారు. జిల్లాలోని జిల్లెళ్ల గ్రామంలో యూరియా కొరతపై రైతులు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్ల మధు మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడలేదని గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. అమలు చేయలేని హామీలతో ప్రజలను మోసం చేసి, ఇప్పుడు యూరియాను కూడా సకాలంలో అందించలేకపోతున్నారని విమర్శించారు. రైతులను గోస పెట్టే ఏ ప్రభుత్వమైనా కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు.

"రైతులను ఆదుకోలేని సీఎం ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే," అంటూ ఆయన ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రజల గురించి పట్టించుకోకుండా, "దాచుకుని దోచుకునే" పద్ధతిలో పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. పరిపాలన చేతకాకపోతే సీఎం పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు పెడుతూ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని, యూరియా కోసం రైతులు రోడ్లెక్కినా పట్టించుకోవడం లేదని మధు మండిపడ్డారు. రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని అన్నారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. "రైతులను మోసం చేసే ఏ ప్రభుత్వమైనా నిలబడదు, మీకు అదే గతి పడుతుంది," అని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే యూరియా సరఫరా చేయాలని, లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్ర ఆందోళన కార్యక్రమాలను చేపడతామని మాట్ల మధు తెలిపారు.

# పభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించనుంది. ఈ నూతన కార్యక్రమం కింద మన జిల్లాలోని 13 పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు త్వరలో ప్రారంభం కానున్నాయి. నాలుగు సంవత్సరాలు, ఆపై వయసు ఉన్న విద్యార్థులు ఈ తరగతుల్లో ప్రవేశం పొందడానికి అర్హులు. మీ పిల్లలను ప్రీ ప్రైమరీ తరగతుల్లో చేర్పించాలనుకుంటే, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమం గురించి ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖను సంప్రదించవచ్చు.

ప్రీ ప్రైమరీ తరగతుల్లో చేరే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా యూనిఫాం, టై, బెల్ట్, మరియు షఉస్ అందించనుంది. ఈ తరగతులను బోధించడానికి ప్రీ ప్రైమరీ విద్యలో నిష్ణాతులైన అధ్యాపకులను నియమించారు.

# వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో భారత్ విజయారంభం




**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రతిష్టాత్మక బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, హెచ్ఎస్ ప్రణయ్ విజయవంతంగా తొలి అడుగులు వేశారు. మంగళవారం జరిగిన తొలి రౌండ్ పోరులో ఇద్దరూ అద్భుత ప్రదర్శన చేసి రెండో రౌండ్‌కు చేరుకున్నారు. మాజీ చాంపియన్ సింధు 23–21, 21–6తో ప్రపంచ 69వ ర్యాంకర్ బల్గేరియా ప్లేయర్ కలోయన నల్బంటొవపై గెలిచింది. మొదటి గేమ్‌లో 0–4తో వెనుకబడి మొదలుపెట్టిన సింధు, విరామం తర్వాత పుంజుకొని వరుస స్మాష్‌లు, క్రాస్ కోర్ట్ విన్నర్స్‌తో ఆధిక్యం సాధించింది. గేమ్ పాయింట్లు కోల్పోయిన ప్రత్యర్థి బలహీనతను సద్వినియోగం చేసుకున్న సింధు చివరికి గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో అయితే పోరు ఏకపక్షం అయ్యి సింధు ఆధిపత్యం చాటింది. పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్ 21–18, 21–15తో ఫిన్లాండ్ క్రీడాకారుడు జోకిమ్ ఓల్డార్ఫ్‌పై విజయం సాధించాడు. 47 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే ప్రణయ్ తనదైన శైలిలో ఆడుతూ ప్రత్యర్థికి తావివ్వలేదు. తద్వారా భారత అగ్రశ్రేణి షట్లర్లు ఈ చాంపియన్‌షిప్స్‌లో విజయారంభం చేసి, మెరుగైన ఫలితాలపై ఆశలు రేకెత్తించారు.




## గోవాలో చెస్ ప్రపంచకప్

**బలగం టీవీ, హైదరాబాద్**

భారత్ మరో ప్రతిష్టాత్మక టోర్నీకి ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమైంది. ఈ ఏడాది అక్టోబర్ 30 నుంచి నవంబర్ 27 వరకు జరుగబోయే ఫిడే ప్రపంచకప్ భారత్‌లో జరుగనుంది. ఈ మెగా టోర్నీని గోవాలో నిర్వహించనున్నట్టు ఫిడే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. 8 రౌండ్లుగా సాగే ఈ

# ఓటు దొంగతనం గుజరాత్ నుంచే ప్రారంభమైంది

(మొదటి పేజీ తరువాయి)

గతంలో జరిగిన ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వాటి తేదీని ఎన్నికల కమిషన్ (ఈసీఐ)కు బదులు బీజేపీనే నిర్ణయిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల చోరీకి జరుగుతున్న యత్నాలపై ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఒక్కమాట కూడా మాట్లాడట్లేదని ప్రశ్నించారు. 'ఓటరు అధికార యాత్ర'లో భాగంగా బీహార్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం మరో 40 ఏండ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా అన్నారని.. ఆ విషయం ఆయనకు ఎలా తెలుసని రాహుల్ ప్రశ్నించారు. ఈ విధంగా ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లైనా అధికారంలో ఉండొచ్చని ఎద్దేవా చేశారు. కొన్నేండ్ల క్రితం గుజరాత్ ఎన్నికల్లో మొదలైన ఈ ఓట్ల చోరీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వరకు వచ్చిందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కచ్చితంగా ఎన్నికల తేదీలను మారుస్తారని ఆరోపించారు. వీటిని ఎవరూ ప్రశ్నించకుండా, ఎన్ని అక్రమాలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్‌పై కేసు నమోదు చేయకుండా చట్టం తీసుకొచ్చారని అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ కొత్త ఓటర్లు వచ్చారో అక్కడ బీజేపీ విజయం సాధించిందని అన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై ఎప్పటికైనా కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. బీహార్ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి ఎంత దూరమైనా వెళ్తుందన్నారు. ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదు..అది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని అన్నారు. ఇప్పుడు మనం ఓటు హక్కును కోల్పోతే..రాజ్యాంగాన్ని ఎన్నటికీ రక్షించుకోలేమని తెలిపారు. " నేను అబద్ధం చెప్పడం లేదు. నా వద్ద నిజాలు ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడుతాను. ఈ ఓట్‌చోరీపై ఒక్క బీజేపీ నాయకుడు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దొంగ ఎప్పుడూ నిశబ్ధంగానే ఉంటాడు ఎందుకంటే దొంగతనం చేశానని అతడికి తెలుసు. రాజ్యాంగం లేకపోతే కనీసం రైతులు కూడా ఏం చేయలేరు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ త్రివర్ణ పతాకం ముందు సెల్యూట్ చేసేది కాదు. ఇప్పుడు చేస్తోంది కానీ, లోపల మాత్రం చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతోంది" అని రాహుల్ అన్నారు.

ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా.. బీహార్‌లో మంగళవారం జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో రేవంత్ రెడ్డి , ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), పొన్నం ప్రభాకర్ తదితరులు బీహార్‌లోని సుపాల్‌లో యాత్రలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ,ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులు వాహనంపై ఓటర్లకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ప్రయాణమార్గంలో ప్రజలకు స్వాగతం పలుకుతూ చేతులు ఊపారు.

# 30 నుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

సాధించిన ఫలాలు, భూగర్భజలాల పెంపు, పెరిగిన సాగు విస్తీర్ణం తదితరాంశాలను సైతం అసెంబ్లీ వేదికగా వివరించాలని హరీష్‌రావుకు కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే పలు సందర్భాల్లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. తద్వారా తమ పార్టీ నేతలకు అవగాహన కల్పించారు. అయితే కాళేశ్వరం రిపోర్టును రద్దు చేయాలనీ, దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని మాజీ సీఎం కేసీఆర్, అప్పటి భారీ నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు కోర్టులో పిటీషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆ పిటీషన్‌ను కొట్టేసింది. ఈ క్రమంలో రాబోయే అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గా కొనసాగనున్నాయి. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ ఈసారైనా అసెంబ్లీకి వస్తారా? లేదా? అనే చర్చ కొనసాగుతోంది. ఒకవేళ ఆయన హాజరు కాకపోతే అధికార పక్షం ధాటిని కేటీఆర్, హరీశ్‌రావు ఎదుర్కొని, తిప్పికొట్టాల్సి ఉంటుంది.

జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇటీవల కాళేశ్వరం అవకతవకలపై నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. అయితే, ఈ నివేదికను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులివ్వడానికి నిరాకరించింది. నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టొద్దని కోరిన పిటిషనర్ల విన్నపాన్ని తోసిపుచ్చింది.అసెంబ్లీలో చర్చ జరిపిన తర్వాతే చర్యలు ఉంటాయని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు స్పష్టం చేశారు. ఈ వాదనలన్నిటిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, నివేదికను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో మూడు వారాల్లో కౌంటర్ సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఐదు వారాలకు వాయిదా వేసింది.

# సాదా బైనామాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అంగీకరిస్తూ కేసు విచారణను ముగించింది. సాదాబైనామా క్రమబద్ధీకరణ నిమిత్తం ఐదేండ్ల క్రితం రాష్ట్ర సర్కార్ జీవో 112ను జారీ చేయగా, నిర్మల్ జిల్లాకు చెందిన షిండే దేవిదాస్ దాన్ని సవాలు చేస్తూ పిల్ దాఖలు చేశారు. 2020లో వెలువడిన జీవోను రద్దు చేయాలని కోరగా, అదే ఏడాది నవంబర్‌లో హైకోర్టు స్టే ఇచ్చింది. ఆర్ఓఆర్ యాక్ట్ 71 రద్దవ్వడంతో భూభారతి చట్టం అమల్లోకి వచ్చిందని ప్రభుత్వం చెప్పింది. పాత చట్టం మేరకు వేసిన పిల్‌లోని స్టే ఎత్తివేయాలని కోరింది. ఈ మేరకు అనుబంధ పిటిషన్ వేసింది. కొత్త చట్టం నిబంధనలకనుగుణంగా తాము కూడా సవరణ పిటిషన్ వేశామనీ, స్టేను కొనసాగించాలని పిటిషనర్ కోరారు. దీనిపై స్పందించిన హైకోర్టు, పాత చట్టంలోని నిబంధనలను సవాల్ చేసిన పిల్ విషయంలో కొత్త చట్ట నిబంధనలకు ఎలా ఉత్తర్వులు కోరతారని ప్రశ్నించింది. గతంలో పలుసార్లు వాయిదాలు తీసుకుని ఇప్పుడు సవరణ పిటిషన్ వేయడంలో ఉద్దేశం ఏమిటని కూడా అడిగింది. పాత చట్టం స్థానంలో కొత్త చట్టం వచ్చినందున కొత్తగా పిల్ దాఖలు చేసుకోవచ్చునని పిటిషనర్‌కు వెసులుబాటు కల్పించింది. పాత పిల్‌లోని విషయాలను ఆధారంగా చేసుకుని కొత్త చట్టంలోని అంశాలపై ఉత్తర్వులు కోరడం సబబు కాదని పేర్కొంది. కొత్త అంశాలతో దాఖలు చేసిన సవరణ పిటిషన్‌ను అనుమతి ఇవ్వలేమని వెల్లడించింది. కొత్త చట్టం తీసుకువచ్చిన ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి రైతులకు చెందిన సాదా బైనామాల క్రమబద్ధీకరణకు గత మధ్యంతర ఉత్తర్వులు అడ్డంకిగా ఉన్నాయని చెబుతోందని గుర్తు చేసింది. పాత చట్టం మేరకు దాఖలైన పిల్ విచారణ కొనసాగింపు వ్యర్థమని స్పష్టం చేసింది. దీంతో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవరోధాలు తొలగిపోయాయి. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ జీఎం.మొహియుద్దీన్‌తో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. పిల్‌పై విచారణను కొనసాగించేందుకు నిరాకరించింది. ఇకపై విచారించాల్సిన అవసరం లేదని తెలిపింది. పాత చట్టానికి బదులుగా వచ్చిన కొత్త చట్ట నిబంధనలను కూడా సవాల్ చేస్తూ పిల్‌ను సవరిస్తూ అనుబంధ అఫిడవిట్ వేశామన్న పిటిషనర్ అభ్యర్థనను తిరస్కరించింది. కొత్త చట్ట నిబంధనలపై పిటిషన్ వేసుకోవచ్చునని హితవు చెప్పింది. సాదా బైనామాల క్రమబద్ధీకరణ జీవోను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిల్‌ను గతంలో విచారించిన హైకోర్టు, క్రమబద్ధీకరణకు జీవో అమలును నిలిపివేస్తూ... 2020 నవంబర్ 11న మధ్యంతర స్టే ఇచ్చింది. కొత్త చట్టం తెచ్చామనీ, గతంలోని స్టేను రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వం మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. దీంతోపాటు ప్రధాన పిటిషన్‌లను కలిపి బెంచ్ విచారణ జరిపి తుది ఉత్తర్వులను వెలువరించింది.

సాదా బైనామాల క్రమబద్ధీకరణ విషయంలో అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనతో హైకోర్టు ఏకీభవించింది. 2014కు ముందు 12 ఏండ్లుగా సాదా బైనామాల కింద కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. ప్రభుత్వ గడువు మేరకు సుమారు 9.25 లక్షల అప్లికేషన్లు ప్రభుత్వానికి అందాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందనీ, ఇందులో సెక్షన్ 6 ప్రకారం 2014కు ముందు 12 ఏండ్ల పాటు భూమి స్వాధీనంలో ఉన్నవారికి క్రమబద్ధీకరణ చేసేందుకు ఆస్కారం ఉందన్నారు. పిటిషనర్ తరపు సీనియర్ అడ్వకేట్ ప్రభాకర్ వాదిస్తూ, పాత చట్టంలోని నిబంధనల మేరకు పిల్ వేసిన మాట వాస్తవమేననీ, అయితే, ప్రభుత్వం కొత్తగా రూపొందించిన భూభారతి చట్ట నిబంధనను కూడా సవాలు చేస్తూ సవరణ పిటిషన్ వేసినట్టు చెప్పారు. పిల్‌ను విచారించాకే తుది ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. పాత చట్టం బదులు కొత్తచట్టంలోని నిబంధన వచ్చిందని ప్రభుత్వం చెప్పి స్టే ఎత్తివేయాలని కోరడం చెల్లదన్నారు. సవరణ పిటిషన్‌లోని అంశాలను పరిశీలిస్తే స్టే ఎత్తివేయాల్సిన అవసరం లేదన్నారు. సవరణ పిటిషన్‌పై వాదనలకు అనుమతి ఇవ్వాలని కోరారు. కొత్త చట్టంలో కూడా పాతదరఖాస్తులను మాత్రమే అనుమతిస్తున్నారని చెప్పారు.

# మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకం

(మొదటి పేజీ తరువాయి)

పౌచ్‌లు, డిజిటల్ వెయింగ్ మెషిన్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

మంగళవారం ఈగల్ బృందాలు తెలిపిన వివరాల మేరకు.... మహీంద్ర యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేవలం వినియోగదా రులుగానే కాకుండా పంపిణీదారులుగా కూడా వ్యవహరించారని గుర్తించిన ఈగల్ బృందాలు ముందు విద్యార్థులు మహ్మద్ అషార్ జావీద్‌ఖాన్, నేవీల్‌ను అరెస్టు చేశారు. వారిని విచారిస్తే నిందితులిద్దరు ఢిల్లీలో ఉండే నైజీరియాకు చెందిన "నిక్"తో సంబంధాలు పెంచుకుని అతని నుంచి 'ఏండీఏంఏ' గోలీలు తెప్పిస్తున్నారని తేలింది. వాటిని హాస్టళ్లలో, పబ్‌లలో స్నేహితులకు విక్రయించారని తెలిసింది. మహీంద్రా యూనివర్సిటీలో చదువుతున్న మణిపూర్‌కు చెందిన నెవెల్ టాంగ్‌బ్రామ్ డిల్లీ నుంచి డ్రగ్స్ తెప్పించుకున్నాడు. సరఫరా దారునికి యూపీఐ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేశాడు. సులువుగా డబ్బులు వస్తుండడంతో అదే యూనివర్సిటీలో చదువుతున్న ఢిల్లీకి చెందిన మహ్మద్ అసర్ జావీద్ ఖాన్, జీడిమెట్లకు చెందిన అంబటి గణేష్, బుస్సా శివకుమార్‌లతో చేతులు కలిపాడు. ఢిల్లీ నుంచి కొరియర్‌ద్వారా డ్రగ్స్‌ను, కర్నాటకా తదితర రాష్ట్రాల నుంచి గంజాయిని తెప్పించుకుంటున్నారు. ఢిల్లీలో రూ.30వేలకు మాదక ద్రవ్యాలను కొనుగోలు చేస్తున్న నిందితులు యూనివర్సిటీలోని విద్యార్థులకు, సూరారంతోపాటు వివిధ ప్రాంతాలల్లో స్నేహితులకు, డ్రగ్స్ కావాల్సిన వారి నుంచి గ్రాముకు రూ.2500 వసూళ్లు చేస్తున్నారు. 'ఓజీ' వీడ్ పిల్స్‌ను సిగరేట్‌లో పెట్టి విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ఈగల్ బృందాలు యూనివర్శిటీకి చెందిన 50 మంది విద్యార్థులను విచారించారు. వీరిపై సైబరాబాద్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, యూనివర్సిటీ యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని ఈగల్ బృందాలు సూచించాయి. లేకుంటే విద్యార్థుల చదువు, బంగారు భవిష్యత్తు పాడవుతుందన్నారు.

# 4 రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ (ఐఎండీ) వెల్లడించింది. కొన్ని జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ ఉదయం వాయవ్య బంగాళాఖాతం, ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. ఇది రానున్న రెండ్రోజుల్లో పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణలో మంగళ, బుధవారాల్లో వర్షాలు ఎక్కువగా కురుస్తాయని అంచనా వేశారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. తూర్పు తెలంగాణలోని జిల్లాల్లో కుండపోత వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది.